నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం
28 మార్చి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

# బీసీ హాస్టల్ విద్యార్థి దుర్మరణం బాధాకరం



- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- వార్డెన్ సస్పెన్షన్ కు ఆదేశం
- విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోండి
- తల్లిదండ్రుల కంట కన్నీరు రానీయొద్దు : మంత్రి సవిత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు బీసీ హాస్టల్ విద్యార్థి కిశోర్ చెరువులో పడి దుర్మరణం పాలవ్వడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థి మృతిపై విచారకరమని ఆవేదన వ్యక్తంచేస్తూ, విద్యార్థులపై పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ వార్డెన్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పల్నాడు జిల్లా వెందుర్తి మండలం గంగలకుంట గ్రామానికి చెందిన బి.కిశోర్ గుంటూరుకు చెందిన వట్టి చెరుకూరు బీసీ హాస్టల్ లో తొమ్మిదో తరగతి చదువుతున్నాడన్నారు. ప్రమాదవశాత్తు గురువారం ఉదయం చెరువులో పడి కిశోర్ దుర్మరణం పాలవ్వడం బాధాకరమన్నారు. దుర్ఘటన జరిగిన వెంటనే మృతుడి తల్లిదండ్రులకు సమాచారమందించామన్నారు. హాస్టల్ విద్యార్థుల కదలికలపై దృష్టి పెట్టకుండా నిర్లక్ష్యం వహించిన వార్డెన్ శారదా రాణిని సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. చేతికందికొచ్చిన కొడుకు మృతి చెందడం బాధాకరమని, మృతుడి తల్లిదండ్రుల కడుపుకోత వర్ణాతీతమని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థి తల్లిదండ్రులకు మంత్రి సవిత తన ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. దుర్ఘటనకు గల కారణాలపై విచారణకు ఆదేశించామన్నారు.

**విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోండి...**

హాస్టల్ విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని వార్డెన్లకు, ఇతర సిబ్బందికి మంత్రి సవిత స్పష్టంచేశారు. ప్రభుత్వంపైనా, అధికారులపైనా నమ్మకంతో తమ పిల్లలను హాస్టళ్లలో చేర్చుతున్నారన్నారు. తల్లిదండ్రులు కంటనీరు పెట్టకుండా, గర్వపడేలా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత హాస్టల్ సిబ్బందిపై ఉందన్నారు. వట్టిచెరుకూరు వంటి ఘటనలు చోటుచేసుకోడం క్షమించరాని నేరమన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కానివ్వొద్దని స్పష్టంచేశారు. హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ప్రకటనలో మంత్రి సవిత స్పష్టంచేశారు.

## ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ 2025-26 అధ్యక్షురాలిగా

# డాక్టర్ పి.విజయ ఏకగ్రీవం

**గుంటూరులోని లలితా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, న్యూరోసైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ పి. విజయ, ఎండీ., డి ఎం, ఎస్ డబ్ల్యూఎస్ ఓ, ఎఫ్ ఐఎఎన్ , ఎఫ్ ఐఎఎంఎస్.**



**గుంటూరు మేజర్ న్యూస్ :** ప్రతిష్టాత్మకమైన ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఐఎస్ ఎ) 2025–26 అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మార్చి 20 నుండి 23 వరకు లక్నోలోని హాలిడే ఇన్ లో జరిగిన 18వ వార్షిక ఇండియన్ నేషనల్ స్ట్రోక్ కాన్ఫరెన్స్ (%×చీూజ%) 2025 సందర్భంగా డాక్టర్ విజయ ప్రెసిడెంటు గా బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రతిష్టాత్మక పదవిని అధిరోహించిన తొలి ఆంధ్రప్రదేశ్ న్యూరాలజిస్ట్ ఆమె అరుదైన ఘనత సాధించారు. ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఐ ఎస్ ఎ) దేశ వ్యాప్తంగా స్ట్రోక్ నిపుణులను ప్రాతినిధ్యం వహిస్తున్న అగ్రశ్రేణి సంస్థగా 1,300 మందికి పైగా సభ్యులను కలిగి ఉంది. చండీగఢ్ లోని పీజీమర్ కి పూర్వ విద్యార్థిగా, డాక్టర్ విజయ విద్యాపరంగా అత్యుత్తమ అకాడమిక్ రికార్డు కలిగి ఉన్నారు. 1996లో ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటి స్ట్రోక్ యూనిట్ను స్థాపించిన పయనీర్ గా, గత మూడు దశాబ్దాలుగా స్ట్రోక్ చికిత్స, పరిశోధన, విధాన రూపకల్పనలో అంకితభావంతో పనిచేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాలకు ఆహ్వానిత అధ్యాపకురాలిగా, ప్రముఖ జర్నల్స్లో 60కి పైగా ప్రచురణలతో, స్ట్రోక్ సంరక్షణ విధానాలను

మిగతా 3వ పేజీలో



## చెరువులో పడి హాస్టల్
# విద్యార్థి మృతి

**వట్టి-చెరుకూరులో ఘటన**



**గుంటూరుజిల్లా నేటిదినపత్రిక సూర్య బ్యూరో**

స్నానం చేసేందుకు మంచినీటి చెరువు వద్దకు వెళ్లి కాలు జారీ చెరువులో పడి

మిగతా 3వ పేజీలో



# సూర్యలంక బీచ్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

- కేంద్ర పర్యాటక శాఖ నుంచి రూ. 97.5 2 కోట్లు మంజూరు
- ప్రాజెక్టుకు కృషి చేసిన పెమ్మసాని
- కేంద్ర పర్యాటక శాఖ మంత్రితో చర్చలు
- 45 రోజుల్లో నిధులు మంజూరు
- నిధుల బాధ్యత పూర్తిగా కేంద్రానిదే : పెమ్మసాని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సూర్యలంక బీచ్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద రూ. 97.52 కోట్లను మంజూరు చేయించుకోవడం చాలా ఆనందంగా ఉంది.” అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం స్వయంగా ప్రకటించారు. కాగా అన్ని ప్రాజెక్టుల వలే ఈ ప్రాజెక్టుకు కూడా అయ్యే పూర్తి ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని ఆయన ఈ ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పనితీరును పెమ్మసాని వ్యక్తిగతంగా ఢిల్లీలోని తన కార్యాలయం నుంచి పరిశీలించారు. జనవరి నుంచి ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పరిశీలనలో భాగంగా ఫిబ్రవరిలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ కి తొలిసారి లేఖ రాశారు. పలుమార్లు ఆయనను వ్యక్తిగతంగా కలిసి, సమగ్ర వివరాలను, స్థానిక సమస్యలను తెలియజేశారు. ఫలితంగా సూర్యలంక బీచ్ అభివృద్ధికి లేఖ రాసింది మొదలు కేవలం 45 రోజుల్లోనే రూ. 97.52 కోట్లను బాపట్ల జిల్లాకు సేకరించి పెట్టడంలో పెమసాని రోల్ పోషించారు.

**పెమ్మసాని చొరవతో**

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వదేశ్ దర్శన్ 2.0 పథకం తొలుత రూ. 600 కోట్ల బడ్జెట్ తో దేశ వ్యాప్తంగా కేవలం 6 ప్రాజెక్టులను చేపట్టింది. అయితే పర్యాటక అభివృద్ధిలో సూర్యలంకకు స్థానం కల్పించేందుకుగాను పెమ్మసాని తీవ్రంగా కృషి చేశారు. ఆ పథక నిర్వహణలో కొద్దిపాటి సాంకేతిక సర్దుబాట్ల బాధ్యతను ఆయన దగ్గరుండి చేపట్టారు. సర్దుబాటలో భాగంగా 6 ప్రాజెక్టులను కాస్తా 14 ప్రాజెక్టులుగా రూపొందించిన పెమ్మసాని బడ్జెట్ ను కూడా రూ. 600 నుంచి 1,000 కోట్లకు పెంచారు. పెంచిన ప్రాజెక్టు పనుల్లో సూర్యలంక బీచ్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టును కూడా జత

మిగతా 3వ పేజీలో

## ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలలో భాగంగా గురువారం ఉదయం గుంటూరు కలక్టరేట్ ఆవరణలోని ఇవియంలు భద్రపరిచిన గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ పరిశీలించారు. సిసిటీవి పనితీరు, అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. ఇవియంల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ షేక్.ఖాజావలి, గుంటూరు ఆర్డిఓ కె.శ్రీనివాస రావు, అడిషనల్ ఫైర్ ఆఫీసర్ కృష్ణా రెడ్డి, ఆర్ అండ్ బి ఎలక్ట్రికల్ డి.ఈ ఏ. నాగేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బిల్లా సునీల్, టిడిపి పార్టీ తరపున ఓంకార్, కంచర్ల శివరామయ్య, బిజెపి పార్టీ తరపున చరక కుమార్ గౌడ్, జనసేన పార్టీ తరపున త్రినాథ్, వైయస్సార్ పార్టీ తరపున అత్తోట జోసఫ్, బిఎస్పీ పార్టీ తరపున చిరతనగండ్ల వాసు, ఆమ్ ఆద్మీ పార్టీ తరపున డాక్టర్ సేవా కుమార్, గుంటూరు పశ్చిమ మండల తహాశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎలెక్షన్ సెక్షన్ పర్యవేక్షకులు మల్లేశ్వరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వినుకొండ తహాశీల్దార్ ఆధ్వర్యంలో సర్వేయర్లతో రివ్యూ



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ తహాశీల్దారు ఈరోజు కార్యాలయము నందు గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్ల తో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసియున్నారు. సదరు మీటింగ్ నందు ప్రభుత్వం వారు చేపట్టిన పి-4 సర్వే, వర్క్ ఫ్రమ్ హెూమ్ సర్వే, ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీ, రీ సర్వే, ప్రజలకు రెవెన్యూ సేవలు అందించుట మరియు ఇతర రెవెన్యూ అంశముల పై రివ్యూ నిర్వహించరు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో 12వ వార్డు నందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ దువా ఇఫ్తార్ విందు కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు ఇఫ్తార్ విందు వడ్డించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముస్లిం నేతలు వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాలో రసవత్తరంగా ఎన్నికలు

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో నిర్వహించిన పోలింగ్‌కు సంబంధించి గురువారం నర్సాపేట మండల పరిషత్ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది జిల్లాలో మొత్తం 39 ఉపసర్పంచ్ పదవులకు పోలింగ్ నిర్వహించగా రొంపిచర్ల మండలంలో ఒకటి దుర్గిలో ఒకటి పిడుగురాళ్లలో మండలంలో ఒకటి మాచవరం మండలంలో రెండు చోట్ల వాయిదా పడ్డాయి మొత్తం 34 సర్పంచ్ పదవులకు అభ్యర్థులు ఎంపికైనట్లు అధికారులు ప్రకటించారు అచ్చంపేట వైస్ ఎంపీపీ ఎన్నిక సజావుగా సాగింది.

## అర్జీదారులు సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మన్నవ, మాణిక్యాలరావు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పల్నాడు జిల్లా, వినుకొండ మండలం, ఏనుపాలెం గ్రామంలో తన కూతురిపై సామూహిక అత్యాచారం చేసి చంపి కాలువలో పడేశారని.. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసి పది నెలలు అయినా ఇంకా దోషులను పట్టుకోలేదని.. దయ చేసి త్వరగా పోలీసులు విచారణ జరిపి దోషులకు కఠిన శిక్షపడేలా చేసి తన కూతురు మరణానికి శాంతికలిగేలా చూడాలని కాకినాడ జిల్లా జగన్నాధపురం గ్రామానికి చెందిన పి.మంగమ్మ అనే మహిళ గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ, లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావులకు ఫిర్యాదు చేశారు. టీడీపీ కార్యకర్త ఇంటిమీదకు వైసీపీ నాయకులు రాడ్లు, బ్యాట్లు తీసుకొని దాడికి వస్తుంటే.. తాను వీడియో తీసి పోలీసులకు ఇచ్చినందుకు తనను ప్రథమ ముద్దాయిగా చేర్చి అసలు గొడవకు కారకులైన వైసీపీ నేతలను గుత్తి సీఐ వెంకట్రామిరెడ్డి నాడు వదిలేశారని... అతనిపై చర్యలు తీసుకొని తన మీదపెట్టిన అక్రమ కేసును తొలగించాలని అనంతపురం జిల్లా గుంతకల్ మండలం తొండపాడు గ్రామానికి చెందిన సి.సత్యనారాయణ నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంకు చెందిన దుర్గాప్రసాద్ రావు విజ్ఞప్తి చేస్తూ.. 2016-2017 లో ఎమ్జీఎన్ఆర్ఈజీఎస్ కింద తమ గ్రామంలో అంగన్వాడీ భవనం నిర్మించానని.. దానికి ఇప్పటికి బిల్లు రాక ఇబ్బంది పడుతున్నానని.. దయ చేసి తనకు రావాల్సిన బిల్లు వెంటనే వచ్చేలా చూడాలని వేడుకున్నాడు. కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంకి గ్రామానికి చెందిన నాగేంద్రకుమార్ విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో ఉన్న వరద కాల్వను ఆక్రమించుకోవడం వలన వరదల సమయంలో పక్కనే ఉన్న పలు కాలనీలు ముంపుకు గురి అవుతున్నాయని.. అంతే కాకుండా తమ పొలం కూడా పూర్తిగా ముంపుకు గురి అవుతుందని.. దయ చేసి కాల్వపై ఆక్రమణలను తొలగించాలని గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చారు. కడప జిల్లా కడప టౌన్ కు చెందిన పడదుర్తి రాంమోహన్ ఆచారి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ... మజ్జారి రామకృష్ణ అనే వ్యక్తి వద్ద పొలం కొనుగోలు కోసం కోటి 45 లక్షలు చెల్లించాక... ఇంట్లో తలెత్తిన సమస్యల కారణంగా మిగిలిన డబ్బులు కట్టలేకపోయామని.. దానికి వారి వద్దకు వెళ్లి విషయం చెప్పి తాము కట్టిన డబ్బులకు ఎంత భూమి వస్తే అంత రిజిస్ట్రేషన్ చేయమని అడగ్గా.. వారు అందుకు అంగీకరించకపోగా.. తిరిగి తమపైన దాడి చేసి బలవంతంగా సంతకాలుపెట్టించుకొని ఆ పొలంలో అక్రమ లేఅవుట్ లు వేసి విక్రయించారని.. దీనిపై విచారించి తమకు న్యాయం జరిగేలా చూడాలని నేతలకు అర్జీ ఇచ్చి వాపోయాడు. తమ బిడ్డలు విదేశాల్లో చదువులకోసం వెళ్లారని.. వారి చదువులకు విదేశీ విద్య సాయంను అందించి ఆదుకోవాలని తోట రమాదేవి, శ్రీనివాసరావు తదితరులు విజ్ఞప్తి చేశారు. కృష్ణా జిల్లా పెనమలూరికి చెందిన ఓ వివాహిత విజ్ఞప్తి చేస్తూ.. తనను మోసం చేసి పెళ్లి చేసుకోవడమే కాకుండా.. పెళ్లి అయిన పదిరోజులకే తనను తన పుటింట్లో వదిలేసి తన భర్త అతని కుటుంబ సభ్యులు అసలు పట్టించుకోవడంలేదని.. వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం జరిగేలా చూడాలని ఆమె గ్రీవెన్స్ లో వేడుకుంది. వివిధ సమస్యలపై టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలివచ్చిన అర్జీదారులకు ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ ఫిర్యాదు స్వీకరించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



## ఇఫ్తార్ దువాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి





**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని బరంపేట ట్రంకుపేటల బజార్ నందు పవిత్ర రంజాన్ మాసంలోని "షబ్బేఖదర్" (సతామి) పర్వదినాన నూతనంగా నిర్మించిన" హుజైఫ" మసీదు నందు మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇఫ్తార్ దువా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు, షేక్ గౌస్, పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు షేక్ కరీముల్లా , షేక్ ఖాదర్ బాషా,సయ్యద్ ఖాదర్బాషా, ఒకటో వార్డు నాయకులు షేక్ బారీ, గోల్డ్ మస్తాన్ బాబు జానీ, షేక్ అబ్దుల్లా, వేముల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా

## గంగూరి అజయ్ కుమార్



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బార్ సోసియేషన్ ఎన్నికలు నేటితో ముగిశాయి. హెూరాహెూరీగా జరిగిన సత్తెనపల్లి బార్ ఎన్నికలలో అధ్యక్షుడిగా గంగూరి అజయ్ కుమార్ 33 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా, ప్రత్యర్థి చిలకా చంద్రశేఖర్ 52 ఓట్లు పొందారు. వైస్ ప్రెసిడెంట్ గా చిన్నం మణిబాబు ఒక్క ఓటుతో తన ప్రత్యర్థి సర్వేపల్లి సీతారామాంజలి పై విజయం సాధించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ కార్యదర్శిగా బయ్యవరపు నరసింహారావు పొత్తూరి హరి మణికంఠ పై 10 ఓట్లతో విజయం పొందరు. సబ్ కోర్టు సెక్రటరీగా చారి ఖాజావాలి తన ప్రత్యర్థి జొన్నలగడ్డ విజయకుమార్ పై 19 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అసెంబ్లీ ఎన్నికలు తలపించే లాగా జరిగిన ఈ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులు ముగ్గురు గెలవగా వైసిపి మద్దతూతో ఒకరు గెలుపొందారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గురువారం నియోజకవర్గంలోని 49 మంది లబ్దిదారులకు సీఎం సహాయ నిధికి సంబందించిన రూ.48 లక్షల 80 వేల రూపాయల నగదు చెక్కులను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేదలకు అందజేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూసీ ఎం సహాయ నిధిని పేదల పాలిట సంజీవని అని కొనియాడారు. నిరుపేదల వైద్య ఖర్చుల నిమిత్తం ఆపన్న అస్తంలా ఉన్న సీఎం సహాయ నిధిని ఆపదలో ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

# ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన సెర్ప్ అధికారులు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లాలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన వ్యవసాయ శాఖ, సెర్ప్ అధికారుల బృందం గురువారం సందర్శించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కార్యక్రమం లో భాగంగా రైతు సాధికార సంస్థ మేనేజ్ సంస్థ సహకారంతో గుంటూరు పట్టణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం జరుగుతుంది. ఇందులో భాగంగా రాష్ట్ర స్థాయి వ్యవసాయ, సెర్ప్ అధికారుల బృందం గురువారం గుంటూరు జిల్లా కొల్లిపర మండలంలోని అత్తోట, తెనాలి మండలంలోని ఎరుకులపూడి గ్రామాల్లో ఈ బృందం పర్యటించింది. ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం(ఏ. పీ. సీ. ఎన్. ఎఫ్) ద్వారా నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ప్రకృతి వ్యవసాయం లో సాగు విధానాలు, మోడల్స్, కార్యక్రమ ఉద్దేశ్యం, అమలు చేసే తీరు తదితర విషయాల గురించి గుంటూరు జిల్లా డీపీఎం రాజకుమారి బృంద సభ్యులకు వివరించారు. అనంతరం అత్తోట గ్రామంలో ఏపీసీఎన్ఎఫ్ అనుసరిస్తున్న 9 సార్వత్రిక సూత్రాలకు సంబంధించిన చక్రాన్ని ప్రదర్శించి ఒక్కో సూత్రం గురించి అధికార బృందానికి వివరించారు. బీజామృతం, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, విత్తన గుళికల తయారీ విధానాలను డెమో పద్ధతిలో ప్రదర్శిం చారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ విధానాలతో సాగు చేస్తున్న రైతు బాపయ్య ఏటీఎం మోడల్‌ను, ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించారు. అలాగే, రైతు ఎన్. రోశయ్య సాగుచేసిన కొబ్బరి తోటలో అంతరపంటగా వేసిన జొన్న పంటను పరిశీలించారు. ఆ పక్కనే రసాయనాలతో సాగు చేసిన రైతు వై. సతీష్ పొలాన్ని సందర్శించి పంటల వ్యత్యాసాన్ని గమనించారు. ప్రకృతి వ్యవసాయంలో పొదుపు సంఘం మహిళల పాత్ర గురించి చర్చించారు. అనంతరం తెనాలి మండలం ఎరుకులపూడి గ్రామంలో మహిళా రైతు టి.విజయలక్ష్మి, రైతు రామకృష్ణ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న ఏటీఎం మోడల్‌ను, గట్లపై కూరగాయల పంటలను పరిశీలించారు. వివిధ జిల్లాలకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు డిప్యూటీ డైరెక్టర్ లు, అసిస్టెంట్ డైరెక్టర్‌లు, వ్యవసాయ శాఖ అధికారులు, సెర్ప్ డీపీఎం, ఏపీఎం లు, రైతు సాధికార సంస్థ సీనియర్ థి మాటిక్ లీడ్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లాపల్లిలో ఎంపీపీ ఎంపీడీవో ఆధ్వర్యంలో సర్వ సభ సమావేశం



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** గురువారం రోజు బొల్లాపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు గౌరవ ఎంపీపీ బత్తి రాములు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశము జరుపబడినది. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ బొల్లాపల్లి మండలంలో అతిపెద్ద సమస్యగా ఉన్నటువంటి తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని తాగునీటి సమస్య అధికమించడానికి మా వంతు కృషి చేస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బొల్లాపల్లి ఎంపీటీసీ లు, సర్పంచ్ లు మరియు అన్ని శాఖల మండల అధికారులు అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## కూలిపనులు దొరకడం లేదు

**సిపిఎం ప్రజాయాత్ర ఎదుట ప్రజల ఆవేదన**



**తెనాలి, మేజర్ న్యూస్ :** వ్యవసాయంలో ఎద పద్ధతిలో యంత్రాల వినియోగం కారణంగా కూలి పనులు తగ్గిపోయాయని, పెయింటింగులు రాయల్ ప్లే కారణంగా పెయింటింగ్ పనులు కూడా తగ్గి పోయాయని కరెంటు బిల్లులు ఎప్పటి ముప్పడిగా పెరిగాయని కొల్లిపర ప్రజలు తమ గోడును సిపిఎం ప్రజా చైతన్య యాత్ర దృష్టికి తీసుకువచ్చారు. గురువారం కొల్లిపర దళితవాడ బీసీ ఏరియాలో ప్రజా చైతన్య యాత్రను నిర్వహించారు. గోళ్ళ జోగయ్య మాట్లాడుతూ వరి నాట్లు కోతలు కలుపులు వలన సంవత్సరంలో 300 రోజులు పైగా పనులు దొరికేయని ఇప్పుడు ఎద్ర పద్ధతి మిషనరీ కారణంగా 150 రోజులు పనులు కూడా దొరకటం లేదని ఆవేదన చెందారు. అమ్మ ఒడి డబ్బులు పడలేదని తెలిపారు. గతంలో గతంలో 350 రూపాయలు వచ్చే కరెంటు బిల్లు 650 రూపాయలు వస్తుందని ఫ్రిజ్జులు కూలర్లు కూడా లేవని అయినా గాని కరెంట్ బిల్లు పెరుగుతుందని ఆవేదన చెందారు. కంచర్ల రవితేజ మాట్లాడుతూ తాపీ పనులు నెలలు 20 రోజులు కూడా దొరకటం అనాకష్టంగా ఉందని తెలిపారు దళితవాడలో మెయిన్ రోడ్ లో ఏమంట సైట్ కాలువలు నిర్మాణం జరిగాయని లోపల సైడ్ కాలవలు లేకపోవటం వలన రోడ్లమీద మొరుగు ప్రవహిస్తుందని దోమల బాధ విపరీతంగా ఉందని తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు ములక శివ సాంబిరెడ్డి, కోట చంద్రశేఖర రావులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ 2025-26 అధ్యక్షురాలిగా డాక్టర్ పి. విజయ ఏకగ్రీవం

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించడంలో ఆమె కీలక భూమిక పోషిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పక్షవాతం అత్యంత ప్రబలిన, అంగవైకల్యాన్ని కలిగించే వ్యాధి, 10 కోట్లు కంటే ఎక్కువ మంది పక్షవాతంతో జీవిస్తున్నారు! భారతదేశంలో ప్రతి నిమిషానికి ముగ్గురికి పక్షవాతం సంభవిస్తోంది. సంవత్సరానికి సుమారు 18 లక్షల కేసులు నమోదవుతున్నాయి. గత కొన్ని దశాబ్దాల్లో ఈ సంఖ్య శాతం 100 శాతం పెరిగింది. వారిలో నాలుగో వంతు మంది 40 ఏళ్లలోపు వ్యక్తులు కావడం ఆందోళన కలిగించే విషయం. ఇది భారీ ఆర్థిక, సామాజిక భారం మోపుతోంది.

**ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఐఎస్ఎ) అధ్యక్షురాలిగా డాక్టర్ విజయ లక్ష్యాలు...**

ప్రెసిడెన్షియల్ మెడలియన్ అందుకున్న తర్వాత డాక్టర్ విజయ తన దార్శనికతను ఈ క్రింది థీమ్ వివరించారు: "బ్రెయిన్ స్ట్రోక్ – టైమ్ టు టేక్ యాక్షన్" అంటే ప్రతివ్యక్తి ప్రతి సంస్థ అనేక స్థాయిలో స్ట్రోక్ నివారణ, చికిత్స, పునరాభివృద్ధిపై దృష్టి సారించాలి.పక్షవాతం పై అవగాహన పెంచడం ప్రభుత్వ సంస్థలు, వైద్య సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు (ఎన్జిఓ), మీడియా, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి స్ట్రోక్ నివారణ, చికిత్సపై మేధావులను, నిపుణులను, సామాన్య ప్రజలను చైతన్యవంతం చేయడం. జాతీయ స్ట్రోక్ యాక్షన్ ప్లాన్ రూపకల్పన – పక్షవాత చికిత్స కోసం ప్రామాణికమైన, ఎవిడెన్స్ బేస్డ్ చికిత్స మార్గదర్శకాలను రూపొందించి, దేశవ్యాప్తంగా వైద్యులు, న్యూరాలజిస్టులు అనుసరించేలా ప్రోత్సహించడం. శ్రీ జ్ఞానం, సామర్థ్య అభివృద్ధి యువ స్ట్రోక్ న్యూరాలజిస్టులు, స్ట్రోక్ నర్సులు, అత్యవసర విభాగ (ఇ ఆర్) సిబ్బంది, అంబులెన్స్ సిబ్బందికి సి ఎం ఇ వెబినార్ లు ద్వారా శిక్షణ ఇవ్వడం. ప్రజా చైతన్యం పెంపొందించడం–80 శాతం పక్షవాతాలను నివారించవచ్చు! సరైన జాగ్రత్తలు, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం ద్వారా స్ట్రోక్ ముప్పును తగ్గించవచ్చు. పక్షవాతానికి చికిత్స ఉంది, కానీ "టైమ్ ఇస్ బ్రెయిన్" సమయానికి పక్షవాతాన్ని గుర్తించి హాస్పిటల్ తీసుకురాగలిగితే సరైన చికిత్స ద్వారా నయం చేయవచ్చు. భారతదేశంలో మెరుగైన స్ట్రోక్ సేవలకు ఐఎస్ ఎ కృషి. స్ట్రోక్ సంరక్షణను స్థానిక, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాధాన్యతగా తీర్చిదిద్దడం.దేశవ్యాప్తంగా మెరుగైన స్ట్రోక్ చికిత్స అందుబాటులో ఉండేలా కృషి చేయడం. ప్రతి మెడికల్ కాలేజీలో స్ట్రోక్ యూనిట్ ఏర్పాటు చేయడం. జిల్లా స్థాయిలో అత్యవసర స్ట్రోక్ చికిత్స కేంద్రాలను అభివృద్ధి చేయడం. ప్రతి రోగికి సమానమైన, అధునాతన చికిత్స అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం. అంతర్జాతీయ సహకారం, వ్యూహాత్మక భాగస్వామ్యాలు: అమెరికన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఎఎస్ ఎ), వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూ ఎస్ ఓ), ఆసియా పసిఫిక్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ (ఏపీ ఎస్ ఓ), ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ న్యూరోరిహాబిలిటేషన్ (ఐ ఎఫ్ ఎన్ ఆర్) వంటి ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు చేసుకుని తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని, నూతన చికిత్సా విధానాలను భారతదేశంలో అందుబాటులోకి తీసుకురావడం. స్ట్రోక్ చికిత్సలో కొత్త నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, అధ్యయనాలను పెంచడం, మెరుగైన విధానాలను అవలంభించడం.

## సూర్యలంక బీచ్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

చేయడంలో పెమ్మసాని కేంద్రంలో చక్రం తిప్పారనే చెప్పాలి. సూర్యలంక బీచ్ ప్రాముఖ్యత పర్యాటకంగా పెరగనున్న అభివృద్ధి, తదితర వివరాలను సవివరంగా డిపిఆర్ ద్వారా కేంద్ర పర్యాటక శాఖకు పెమ్మసాని పలుమార్లు వివరించారు. కాగా సంతృప్తిని వ్యక్తం చేసిన కేంద్రం నిధులను విడుదల చేస్తూ గురువారం నాడు ఆమోదం తెలిపింది.

**పెరగనున్న సూర్యలంక ఖ్యాతి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి సుమారు 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ బీచ్ కు ఏపీ నుంచే గాక తెలంగాణ నుంచి కూడా పర్యాటకులు విరివిగా వెళుతుంటారు. ఇక వేసవికాలం, కార్తీక మాసాల్లో అయితే పర్యాటకుల సంఖ్య లక్షల్లో ఉంటుంది. అలాగే రానున్న రోజుల్లో ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి రూపుదిద్దుకోనున్న నేపథ్యంలో సూర్యలంక బీచ్ కు మరింత ప్రాముఖ్యత పెరగనుందంటూ పలు పలు విధాలుగా తెలియజేసిన పెమ్మసాని గారి వివరణకు కేంద్ర పర్యాటక శాఖ సుముఖత వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో నిధుల విడుదలకు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, అలాగే డిపిఆర్ సిద్ధం చేయించిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కి, పర్యాటక శాఖ కార్పొరేషన్ ఎండి అమ్రపాలి కి, ఆ శాఖ అధికారులకు పెమ్మసానికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## చెరువులో పడి హాస్టల్ విద్యార్థి మృతి

(మొదటి పేజీ తరువాయి)

బీసీ హాస్టల్ విద్యార్థి మృతి చెందిన సంఘటన వట్టిచెరుకూరు మండల కేంద్రంలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. హాస్టల్ సంక్షేమ అధికారి టి. సాంబశివరావు, హాస్టల్ విద్యార్థులు తెలిపిన వివరాల మేరకు..పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, జొన్నలకుంట గ్రామానికి చెందిన బిచ్చం వెంకటేష్, రమాదేవి దంపతులకు ముగ్గురు సంతానం. వీరు వ్యవసాయ పనులు చేస్తూ, ముగ్గురు కుమారులను చదివించుకుంటూ జీవిస్తున్నారు. శ్రమజీవులైన దంపతులకు మూడవ సంతానం బిచ్చం కిషోర్ (15). గత ఆరు సంవత్సరాల నుండి వట్టిచెరుకూరు మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ హాస్టల్లో ఉంటూ, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. గురువారం స్థానిక హాస్టల్ ల్లో నీరు సప్లై రాకపోవడంతో స్నానం చేయుటకు నీరులేక ముగ్గురు విద్యార్థులు కలిసి దగ్గర్లో ఉన్న మంచినీటి చెరువు వద్దకు నీళ్లు తెచ్చుకునేందుకు వెళ్లారు. ఇరువురు విద్యార్థులు చెరువు గట్టుపై ఉండగా మృతుడు కిషోర్ చెరువు అంచు లోపలకు దిగి నీరు ముంచుతున్న క్రమంలో కాలు జారి చెరువులో పడిపోయాడు. ఈ విషయాన్ని గమనించిన పైనున్న ఇరువురు విద్యార్థులు దగ్గర్లో ఉన్న స్థానికులకు సమాచారం అందించి వారిని తీసుకువచ్చే లోపు విద్యార్థి కిషోర్ అప్పటికే చెరువులో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో హాస్టల్లో విషాదచాయలతో, బిక్కుబిక్కు మంటూ తోటి విద్యార్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్ లో ఏడుగురు విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు. మృతి చెందిన కిషోర్ కు ఇరువురు అన్నయ్యలు ఉన్నట్లు, వారిలో పెద్ద అన్నయ్య శశి గుంటూరు హిందూ కాలేజీలో డిగ్రీ పూర్తి చేయగా, రెండవ అన్నయ్య నరేంద్ర గుంటూరు కెరీర్ కాలేజీలో మొదటి సంవత్సరం ఇంటర్ పూర్తి చేసినట్లు తెలిపారు. చదువులోనూ, ఆటల్లోనూ ఎంతో హుషారుగా ఉండే కుమారుడు మృతిని తట్టుకోలేక ఆ తల్లిదండ్రులు, కుటుంబ బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకొని, విచారించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని గుంటూరు మార్చురీకి తరలించారు. మృతిని తట్టుకోలేక ఆ తల్లిదండ్రులు, కుటుంబ బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకొని, విచారించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని గుంటూరు మార్చురీకి తరలించారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించవద్దు

**మున్సిపల్ కమిషనర్ శేషన్న**

**తెనాలి, మేజర్ న్యూస్ :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యాపారస్థులు వినియోగించరాదని మున్సిపల్ కమిషనర్ బి శేషన్న పేర్కొన్నారు. స్థానిక ఉప్పు బజారులోని తాడిపర్తి అంజమ్మ కళ్యాణ మండపంలో ప్లాస్టిక్ నిషేధంపై వర్తక, వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ శేషన్న మాట్లాడుతూ 120 మైక్రాన్ల కంటే తక్కువ గల ప్లాస్టిక్ ప్రభుత్వం నిషేధించిందని తెలిపారు. వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని కోరారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ నసీమా బేగం, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దుగ్గిరాల ఎంపీపీగా షేక్ జబీన్ ఏకగ్రీవ ఎన్నిక

## షేక్ జబీన్ కు ధృవీకరణ పత్రాన్ని అందజేసిన ఎన్నికల అధికారి శంకర్






**దుగ్గిరాల ,మేజర్ న్యూస్.**

దుగ్గిరాల మండల పరిషత్ అధ్యక్షురాలుగా షేక్ జబీన్, ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు .దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రెస్సైడింగ్ అధికారి శంకర్ ఎన్నికను నిర్వహించారు .దుగ్గిరాల మండలంలోని 18 ఎంపీటీసీలు గాను 11 మంది ఎంపీటీసీలు హాజరైనారు .తెలుగుదేశం పార్టీ నుండి 9ఎంపీటీసీలు, జనసేన పార్టీ నుండి ఒక ఎంపీటీసీ,. కో ఆప్షన్ మెంబ.ర్ హాజరైనారు .ఎంపీపీ అధ్యక్ష పదవిని బిసి మహిళ కు రిజర్వు అయినది .ఈ మేరకు ప్రిసైడింగ్ అధికారి శంకర్ ఎంపిటిసి సభ్యుల హాజరును సేకరించి కోరం సరిపడా 9 మంది ఎంపీటీసీలు ఉండడంతో ఎన్నిక నిర్వహించారు. ఎంపీపీగా షేక్ జబీన్ కు టిడిపి నుండి బి ఫారం అందజేశారు. ఎంపీపీగా గొడవర్రు గ్రామ ఎంపీటీసీ విశ్వనాధపల్లి శివకుమార్ ప్రతిపాదించగా రేవేంద్రపాడు ఎంపీటీసీ కొప్పుల మధుబాబు బలపరిచారు. .హాజరైన ఎంపిటిసి లలో వేరే వారు పోటీలో లేనందున షేక్ జబీన్ నుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ మేరకు ఎన్నికల ధ్రువీకరణ పత్రాన్ని ఎన్నికల అధికారి శంకర్ ఎంపీపీ కు అందజేశారు .అనంతరం ఎంపీపీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల ప్రక్రియలో ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు ,కార్యాలయ పరిపాలన అధికారి వి .చంద్రమోహన్,రెవెన్యూ అధికారి ఐ సునీత ,ఎంపీపీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు . . అనంతరం కార్యాలయ ఆవరణలో కూటమి నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన దుర్మార్గాలకు అన్యాయాలకు నిరసనగా నేడు ధర్మం న్యాయం గెలిచిందని ఆనందం వ్యక్తం చేశారు.అప్పటి ప్రభుత్వం లోని శాసనసభ్యులు ఆర్కే బీసీ సర్టిఫికేట్ జారీ చేయకుండా పలు ఇబ్బందులకు గురి చేశార ని అన్నారు .అప్పటి ఎంఆర్ఓ మల్లేశ్వరి అధికార అహంకారంతో జబీ న్ కు కుల ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేయకుండా నిలిపివేశారని ఆరోపించారు. ప్రస్తుత ఐటి . విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ చొ రవుతో ధ్రువీకరణ పత్రం మంజూర అయిందన్నారు. మండల అభివృద్ధికి ఎన్నికైన ఎంపీపీ షేక్ జబీన్ మండల అభివృద్ధికి తన వంతుగా కృషి చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నందం అబద్దయ్య, పోతినేని శ్రీనివాసరావు, తమిశెట్టి జానకి దేవి, కేసంనేని అనిత ,పసుపులేటి శ్రీనివాసరావు , వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ గూడూరు వెంకటరావు ,వాసిరెడ్డి శ్రీనివాసరావు ,పాటిబండ్ల కృష్ణ ప్రసాద్, కొరిటాల సురేష్,యేళ్ళ జయలక్ష్మి, కొండూరు ముత్తయ్య, గౌరనేని అనిల్, నెమలి కంటి దేవదాసు, ఉన్న 0ఝూన్సీ ,, యేమినేని కోటేశ్వరావు నర్రా శ్రీనివాసరావు, తోటకూర సీతారామయ్య ,ఎండి నిజాముద్దీన్ ,నంది.పాటి జోగారావు ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఎన్నికకు దూరమైన వైసిపి ఎంపీటీసీలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన దుగ్గి రాల ఎంపీపీ ఎన్నికకు మండల పరిధిలోని వైఎస్ఆర్సిపి ఎంపీటీసీలు డు మ్మా గొట్టారు.దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో. ఎంపీపీ ఎన్నిక లో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రిసైడింగ్ అధికారి శంకర్ ఎన్నికను నిర్వహించారు .మండలంలోని 18 ఎంపీటీసీలు గాను 11 మంది ఎంపీటీసీలు తెలుగుదేశం జనసేన పార్టీ నుండి హాజరైనారు .వైఎస్ఆర్ సీపీ నుండి ఎన్నికైన ఎనిమిది మంది వైఎస్ఆర్సిపి ఎంపీటీసీలు గైర్హాజరైనారు. మొన్నటి వరకు ఎంపీపీ పదవులు కొనసాగిన సంతోష రూపవాణి తో పాటు జడ్పిటిసి మేక తోటి అరుణ ఎంపీపీ ఎన్నికకు దూరంగా ఉన్నారు. కార్యాలయంలో వైఎస్ఆర్సిపి ఎంపిటిసి లకు కేటాయించిన కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి.కాగా ఎంపీపీ అధ్యక్ష పదవి బిసి మహిళకు రిజర్వు కావడంతోచిలువూరు గ్రామ ఎంపీటీసీ షేక్ జబీన్ ఎంపీపీగా ఎన్నిక కాబడ్డారు.గొడవర్రు.గ్రామ ఎంపీటీసీ విశ్వనాధపల్లి శివకుమార్ ప్రతిపాదించగ రేవేంద్రపాడు ఎంపీటీసీ కొప్పుల మధుబాబు బలపరిచారు హాజరైన ఎంపీటీసీలలో పోటీలో ఎవరూ లేనందున షేక్ జమీన్ ఏక్ గ్రీవంగా ఎన్నిక అయినారు.ఎంపీపీ ఎన్నికకు తెలుగుదేశం పార్టీ కి చెందిన 11మంది హాజరుకాగావైఎస్ఆర్సిపి పార్టీ నుండి గెలుపొందిన 8 మంది ఎంపీటీసీలు ఎంపీపీ ఎన్నికకు దూరంగా ఉండడం చర్చయాంచంగా మారింది.

## శ్రీ మహంకాళి అమ్మవారి హుండీ ఆదాయం 13 లక్షల 34. వేల 44 6 రూపాయలు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమమును గురువారం చేపట్టారు. భక్తులు చే సమర్పించబడిన హుండీ కానుకలను లెక్కించగా 13 లక్షల 34,446 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కే. సునీల్ కుమార్ తెలిపారు . హుండీ లెక్కింపు కార్యక్రమమును దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సిహెచ్ వెంకట శ్రీనివాసులు, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త డి. రంగ ప్రసాద్ ,దేవస్థాన సిబ్బంది ,అర్చక స్వాములు స్వచ్ఛంద సేవ సంస్థలు భక్తులు ,తదితరులు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనగా ఆదాయం 13 లక్షల 34 వేల.446 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ కే.సునీల్ కుమార్ తెలిపారు .



## కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో సంక్లిష్టమైన స్ట్రోక్ కేసును విజయవంతంగా చికిత్స



**గుంటూరు మేజర్ న్యూస్ :**

కిమ్స్ శిఖర హాస్పిటల్, గుంటూరులో అధునాతన న్యూరోవాస్కులర్ విభాగం మరోసారి సంక్లిష్టమైన స్ట్రోక్ కేసును విజయవంతంగా నిర్వహించారు. 76 సంవత్సరాల వ్యక్తి స్ట్రోక్ కు చికిత్స తీసుకుంటున్నప్పటికీ కుడివైపు శరీర భాగం తరచూ బలహీనతకు గురి కావడంతో పాటు ఇబ్బందులకు గురవుతున్నడంతో కిమ్స్ శిఖర హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్ కుమార్ రెడ్డి నేతత్వంలో పరీక్షలు నిర్వహించి మెదడుకు రక్తాన్ని సరఫరా చేసి కరోటిడ్ ధమనులలో కొవ్వు కొలెస్ట్రాల్, ఇతర పదార్థాలు పేరుకుపోవడం ( కరోటిడ్ ధమని వ్యాధి) గుర్తించారు. న్యూరో సర్జన్ డాక్టర్ లక్ష్మణరావు నేతృత్వంలో బ్రెయిన్ ఆంజియోగ్రామ్ నిర్వహించి మెదడులో రక్తనాళం కూడా బలహీన పడి ఉబ్బినట్లు, బుడగల లాంటి పరిస్థితి ఉన్నట్లు గుర్తించారు. దీంతో రోగికి చికిత్స అందించడం క్లిష్టతరంగా మారింది. డ్యూయల్ ఆంటీ ప్లేట్లెట్ తెరిపిన ఉపయోగించి రోగికి చికిత్స అందించాలని నిర్ణయించారు. ఈ పద్ధతిలో ప్రమాదాలు, ప్రయోజనాలు క్షుణ్ణంగా అంచనా వేసిన తర్వాత న్యూరో ఇంటర్వెన్షనల్ స్పెషలిస్ట్ డాక్టర్ వివేక్, ఏకకాలంలో కరోటేడ్ ఆర్ట్ స్టెంటింగ్, అన్యురిజం కాయిలింగ్ విధానాన్ని నిర్వహించారు. ఇది రోగి పరిస్థితిని మెరుగుపరచడానికి ఎంతో ఉపయోగపడింది. ప్రక్రియ తర్వాత రోగి స్థిరంగా ఉండటంతో పాటు రోగిని ప్రభావితం చేసే ఫోకల్ వీక్నెస్ న్యూరోలాజికల్ సమస్యలు లేకపోవడాన్ని గుర్తించారు. ఈ కేసులో మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాల( ధమనుల) పనితీరు అంచనా వేయడం, ఇతరత్రా ప్రమాద కారకాలను తెలుసుకోవడం జరిగింది. కిమ్స్ శిఖర హాస్పిటల్ లో మల్టీ స్పెషాలిటీ విభాగాల పర్యవేక్షణలో నిపుణులైన డాక్టర్ల బృందం ఆధునిక సాంకేతిక వైద్య విధానాన్ని అందిపుచ్చుకొని కేసును విజయవంతంగా నిర్వహించారని సి ఓ ఓ సుధాకర్ జాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో ఎమర్జెన్సీ మెడిసిన్ రాజశేఖర్ మాలెంపాటి తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్



గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులలో ఒకటైన జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ తమ తొలి శాఖను గుంటూరు లోని అమరావతి రోడ్డులో నూతనంగా గురువారం ప్రారంభించారు. కొత్త శాఖ డిపాజిట్లు, గృహ రుణాలు, బంగారు రుణాలు, సెక్యూర్డ్, అన్సెక్యూర్డ్ వ్యాపార రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాలు, సరఫరా చైన్ ఫైనాన్స్, వ్యవసాయ రుణాలు వంటి విస్తృత శ్రేణి బ్యాంకింగ్ ఉత్పత్తులు సేవలను అందిచనుంది.జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎండి, సీఈఓ శ అజయ్ కన్వాల్, ఇతర ప్రముఖులు, బ్యాంకు సీనియర్ అధికారుల సమక్షంలో టుబాకో ప్రోడక్ట్స్ – డైరెక్టర్, పొలిశెట్టి సోమసుందరం, శ్యామ్ సుందర్ పోలిశెట్టి ఈ శాఖను ప్రారంభించారు.ఈ సందర్భంగా జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అజయ్ కన్వాల్ మాట్లాడుతూ, “అతి ముఖ్యమైన వాణిజ్య, వ్యవసాయ కేంద్రమైన గుంటూరులో మా మొదటి శాఖను ప్రారంభించటం చాలా సంతోషంగా ఉన్నామన్నారు. వ్యాపార సంస్థలు, వ్యక్తులకు అత్యుత్తమ ఆర్థిక సేవలను అందించడం ద్వారా రాష్ట్ర వృద్ధిలో పాల్గొనాలనే మా నిబద్ధత యొక్క ప్రారంభాన్ని ఈ విస్తరణ ప్రతిబింబిస్తుంది” అని అన్నారు. పోలిశెట్టి సోమసుందరం టుబాకో ప్రోడక్ట్స్ డైరెక్టర్ శ్రీ శ్యామ్ సుందర్ పోలిశెట్టి మాట్లాడుతూ, ‘గుంటూరులో తమ మొదటి శాఖతో జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఆంధ్రప్రదేశ్లో తమ తొలి అడుగు వేసిన ఈ మహోన్నత కార్యక్రమంలో భాగం కావడం సంతోషంగా ఉందన్నారు.అభివృద్ధి చెందుతున్న వాణిజ్య, వ్యవసాయ కేంద్రంగా, శక్తివంతమైన వ్యాపార సంస్థలు, వ్యాపారవేత్తలకు నిలయంగా గుంటూరు ఉందన్నారు. అందుబాటులో అత్యుత్తమ ఆర్థిక సేవల ద్వారా వారు మరింత ఎక్కువ ప్రయోజనం పొందుతారని అన్నారు. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఇప్పుడు 25 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో 796 శాఖలను నిర్వహిస్తుందన్నారు. వీటిలో 32.33 శాతం అన్ బ్యాంక్డ్ రూరల్ సెంటర్ (యుఆర్సీ) శాఖలు దాదాపు 25000 మంది ఉద్యోగులు సంస్థకు వున్నారని తెలిపారు.



## నేటి యువతులు మృగాళ్ళ చేతికి చిక్కకుండా అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి రెంటాల కుమారి**



పెదకాకాని, మేజర్ న్యూస్: మహిళల పట్ల అఘాయిత్యాలు నానాటికి పెరిగిపోతున్నాయని నేటి యువతులు మృగాళ్లకు చిక్కకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి రెంటాల కుమారి అన్నారు. గురువారం మండలం పరిధిలోని నంబూరు గ్రామంలో మహిళా సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా మహిళా సమాఖ్య రెంటాల కుమారి పాల్గొని మాట్లాడుతూ మహిళల పట్ల అఘాయిత్యాలు నానాటికి పెరిగిపోతూన్నాయని, మృగాలు చిన్నారులు,ముసలి వాళ్లను కూడా వదలక ఆకృత్యాలకు పాల్పడుతున్నారన్నారు. నేటి యువతులు మృగాళ్ల చేతికి చిక్కకుండా అప్రమత్తంగా ఉంది అరాచక శక్తులు ఎదురైన వెంటనే పోలీసు వారికి లేదా కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి తగు జాగ్రత్తలు తీసుకొని తనను తాను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు, కూటమి ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు పల్లెలలో మూడు సెంట్లు స్థలాలు కేటాయించి గృహ నిర్మాణ వస్తువులు రేట్లు పెరిగినందున ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల లబ్ధిదారులకు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు, కూటమి ప్రభుత్వం మంత్రి వర్గ సమావేశంలో తీర్మానం చేసి, జీవో విడుదల చేసిందన్నారు ఆ జీవో ప్రకారం అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ పేదవాడి పక్షాన ఎర్ర జెండా పోరాడుతూనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో సుశీల, గిరిజ, కోటేశ్వరమ్మ, మరియమ్మ, యశోద,పాపాయమ్మ, కౌమారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో టీడీపీ జెండా దిమ్మె ఏర్పాటుకు స్థల పరిశీలన - ఎమ్మెల్యే జూలకంటి



వెల్దుర్తి, మేజర్ న్యూస్ : ఈనెల 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డులో తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మెలను నిర్మిచాలని అధిష్టానం పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో వెల్దుర్తి మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ పక్కన టిడిపి జెండా దిమ్మె నూతనంగా నిర్మిచేందుకు అవసరమైన స్థలాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ నెల 29న వెల్దుర్తి మండల కేంద్రంలో జెండా దిమ్మెలు నిర్మాణానికి స్థానిక టీడీపీ నాయకులు సన్నద్ధమవుతున్నారు. ఎమ్మెల్యే వెంట వెల్దుర్తి మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా రామ్ చరణ్ జన్మ దిన వేడుకలు



మంగళగిరి మేజర్ న్యూస్: పాత మంగళగిరి పద్మశాలియ కళ్యాణ మండపం, శ్రీకృష్ణ వృద్ధాశ్రమం లో గురువారం సినీ నటుడు రామ్ చరణ్ జన్మ దిన వేడుకలు వల్లంసెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ మిఠాయి పంపిణీలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కోర్నిపాటి శ్రీను, బళ్ళా శ్రీను , కొండమీది డేవిడ్, సువర్ణగంటి కోటేశ్వర రావు, చింతక్రింది గంగాధర్, జంజనం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రముఖ రంగస్థల కళాకారులు**

## దీపాల సుబ్రహ్మణ్యం కన్నుమూత



**తెనాలి, మేజర్ న్యూస్** తెనాలి పట్టణానికి చెందిన ప్రముఖ రంగస్థల కళాకారులు, హార్మోనిస్ట్ దీపాల సుబ్రహ్మణ్యం గురువారం మృతి చెందారు. తిరుపతమ్మ నాటకంతో తెనాలికి తొలి నంది అవార్డు , ఉత్తమ సంగీతం అవార్డులను అందుకుని పలు భక్తిరస నాటకాలు ప్రేక్షకులకు పరిచయం చేసిన గొప్ప కళాకారనిగా ఆయన పేరు పొందారు. తెనాలి పట్టణ రంగస్థల కళాకారుల సంఘ కోశాధికారి దీపాల సుబ్రమణ్యం ఆయన పనిచేస్తున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైన ఆయన గుంటూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం హఠాన్మరణం చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. అంత్యక్రియలు తెనాలి బీసీ కాలనీలోని కళాకారుల సంఘ భవనం నందు శుక్రవారం ఉదయం నిర్వహించనున్నట్లు తెలిపారు. కళల కాణాచి తెనాలి కీర్తిని ఇనుమడింప చేయడంలో దీపాల పాత్ర ఎనలేనిదని పలువురు కళాకారులు పేర్కొంటున్నారు. ఆయన మృతి పట్ల పట్టణ రంగ స్థల కళాకారుల సంఘంతో పాటు పలువురు కళాకారులు, పుర ప్రముఖులు తమ సంతాపం వ్యక్తం చేశారు.

## రోడ్ మరమ్మత్తుల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా"చదలవాడబి

**నరసరావుపేట మేజర్ న్యూస్:**

నరసరావుపేట సత్తెనపల్లి రోడ్డు ఇస్సాపాలెం రోడ్ల మరమ్మత్తుల పనులు మొదలుపెట్టారు ఈ సందర్భంగా నరసరావుపేట శాసనసభ్యులు డా. చదల వాడ అరవిందబాబు జరుగుతున్న పనులను పరిశీలించారు.



## రీ - సర్వే, రెవెన్యూ, సివిల్ సప్లయిస్ విషయాలపై కలెక్టరేట్ లో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే వీడియో కాన్ఫరెన్స్





**గుంటూరు, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాకు సంబంధించి ఆయా మండలాల్లో జరుగుతున్న రీ - సర్వే పనులు ఏ విధంగా జరుగుచున్నది. ఆయా మండలా ల్లోని రెవెన్యూ సమస్యలు, సివిల్ సప్లయిస్ విషయాలపై పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే పల్నాడు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రీ - సర్వే పనులు జరుగుతున్న తీరు ను అడిగి తెలుసు కున్నారు.రైతులను పిలిపించుకొని రీ - సర్వే కొలతలు,హద్దు రాళ్ళు, బౌండరీలు సక్రమంగా చేపట్టాలని, ఎవరిని నొప్పించ వద్దని, అందరితో సక్రమంగా మాట్లాడాలని సూచించారు. రెవిన్యూ విషయాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే విషయాన్ని ఆర్డీవో,తహశీల్దార్, లేదా ఏడి సర్వేయర్ తో చర్చించాల్సి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి నెల ఒకటో తేదీ నుండి 20వ తేదీ వరకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం, నిత్యవసర సరుకులు ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేసి, పంపిణీ జరుగుతున్న కేంద్రాలలో ఏం.యు.డి వాహనాల దారులు నుంచి, రేషన్ డీలర్ల దాకా అన్ని సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. కలెక్టరేట్ లోని ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ కాలు నుంచి జిల్లాలోని డీఎస్ఓ, మూడు రెవెన్యూ డివిజన్ లో ఉన్న ఆర్డీవోలు,అన్ని మండలాల తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దారులు, ఆయా మండలాల సర్వేయర్లు,వీఆర్వోలు తో మాట్లాడారు.

## టీడీపీ జెండా ఏర్పాటు స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే!

మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్: వెల్దుర్తి మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ పక్కన టిడిపి జెండా దిమ్మె నూతనంగా నిర్మిచేందుకు అవసరమైన స్థలాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డులో పార్టీ జెండా దిమ్మెలను నిర్మిచాలని అధిష్టానం పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఈ నెల 29న వెల్దుర్తి మండల కేంద్రంలో జెండా దిమ్మెలు నిర్మాణానికి స్థానిక టీడీపీ కేడర్ సన్నద్ధమవుతుంది. ఎమ్మెల్యే వెంట యువ నాయకులు అక్కిరెడ్డి,వెల్దుర్తి మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## ఇంచార్జి మేయర్‌ను కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు

గుంటూరు మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతిరావు గుంటూరు నగరపాలం సంస్థ ఇంచార్జ్ మేయర్ షేక్ సజీలాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంను అందించి, వారిని సత్కరించి, గుంటూరు నగర పాలక సంస్థ ఇంచార్జ్ మేయర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. గుంటూరు నగరపాలక సంస్థ ఇంచార్జి మేయర్ సజీలాను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు కొత్తూరు వెంకట సుబ్బారావు, నేరెళ్ల మాధవరావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వి.సుబ్బారావు, చరకా కుమార్ గౌడ్, సురేష్ జైన్, పురుషోత్తం, పురుషోత్తం, మందడపు సురేష్, నాగేశ్వరరావు మరియు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## ప్రజలు సంతోషంగా ఉంటే మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఓర్వ లేకపోతున్నారు

**- ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు**



నర్సాపేట మేజర్ న్యూస్: ఎమ్మెల్యేగా ప్రజలు ఓడించారనే అక్కసుతోనే ఎన్నిక జరగకుండా అడ్డుకుంటున్నారుగోపిరెడ్డి పద్ధతి మార్చుకోకపోతే రోడ్ల మీద తిరగనియంఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబుప్రజలు సంతోషంగా ఉంటే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని నరసరావుపేట ఎమ్మెల్యే డా??చదలవాడ స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాజ్యాంగంలో పొందు పరిచిన ఎన్నికలు జరగనివ్వకుండా శ్రీనివాసరెడ్డి అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యన్నారు. ప్రజలు ఎమ్మెల్యేగా ఓడించారనే అక్కసు తోనే స్థానిక సంస్థల ఎన్నికలు అడ్డుకుంటున్నారన్నారు. ఎన్నికలు జరిగితే స్థానిక ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రజలు సంతోషంగా ఉంటారని తనను ఓడించిన ప్రజల సంతోషంగా ఉండటం ఇష్టం లేకే ఎన్నికలను శ్రీనివాసరెడ్డి అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు విమర్శించారు.ఎంపీపీ ఎన్నికలు జరగకుండా ఎంపీటీసీలను నిర్బంధించి రాజకీయ డ్రామాలాడుతు న్నారని ఆరోపించారు.గోపిరెడ్డి పద్ధతి మార్చుకొని ఎన్నికల్లో పాల్గొనే విధంగా సహకరించకపోతే వైసీపీ నాయకులను ప్రజలు రోడ్లమీద తిరగనివ్వరని హెచ్చరించారు.

## ఈనెల 31వ తేదీకి ముందుగానే రేషన్ లబ్దిదారులు ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి జాయింట్ కలెక్టర్ సూరజ్

**నర్సాపేట మేజర్ న్యూస్:**



పల్నాడు జిల్లా ఈనెల 31వ తేదీకి ముందుగానే రేషన్ లబి ్దదారులు ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉందని,సదరు ఈకేవైసీ ప్రక్రియను లబ్ధిదారు లతో సత్వరమే పూర్తి చేయించ వలసినదిగా జిల్లాలోని అందరూ పౌరసరఫరాల డిప్యూటీ తహసి ల్దార్లను జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ఆదేశించారు.ఈ ప్రక్రి యను నూటికి 100 శాతం పూర్తి చేయాలని సూచనలు చేయాలన్నారు. దీనిని అమలు చేసేందుకు అనేక పద్ధతులు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామ వార్డు సచివాలయాల్లో ,రేషన్ షాపులలో డీలర్ వద్ద ఉన్న ఈ-పాస్ పరికరాలు ద్వారా, మొబైల్ యాప్ ద్వారా ఈకేవైసీ అప్డేట్ చేసుకోవచ్చునన్నారు.5 సంవత్సరాల లోపు పిల్లలు మినహా, మిగిలిన లబ్దిదారులు ఈకేవైసీ ప్రక్రియను తక్షణమేపూర్తి చేయాలన్నారు. ఇది ముఖ్యంగా రేషన్ పంపిణీ వ్యవస్థను సక్రమమగా అమలుచేయడానికి, అక్రమ వినియోగాన్ని నివారించడానికి ఉపయోగపడుతుందన్నారు.

## జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు సమావేశం

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**

జమాతే ఇస్లామీ హింద్ పిడుగురాళ్ల శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు సమావేశం షాధిఖానాలో నిర్వహించడం జరిగింది. ఇందులో జమాతే ఇస్లామీ హింద్ ఏపీ ఎగ్స్ప్రెసిడెంట్ జనాబ్ మొహమ్మద్, రఫీక్ సాహెబ్ పాల్గొన్నారు. అంజుమన్ కమిటీ అధ్యక్షులు జనాబ్ ఉస్మాన్ సాహెబ్, జమాతే ఇస్లామీ హింద్ పల్నాడు జిల్లా బాధ్యులు మౌలానా రెహమాన్ సుఫీ, పిడుగురాళ్ల జె ఐ హెచ్ అధ్యక్షులు జనాబ్ కరీం, నగర ప్రముఖులు వికాస హాస్పిటల్ డాక్టర్ శరత్ చంద్ర, పిడుగురాళ్లలో ఉన్నటువంటి స్కూల్ యాజమాన్యం టీచర్స్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది.




## 13 ప్రాంతాల్లోని మరుగుదొడ్లు, సైకిల్ స్టాండ్ లు, మార్కెట్లకు దఖలు చేసిన సీల్డ్ టెండర్

## - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరపాలక సంస్థకు చెందిన మార్కెట్లు, మరుగుదొడ్లు, సైకిల్ స్టాండ్ లకు సంబధించి 31-03-2026 వరకు లీజు నిర్వహించుకోవడానికి నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు గురువారం స్థానిక నగరపాలక సంస్థ ట్రావెలర్స్ బంగ్లాలో సీల్డ్ టెండర్, బహిరంగ వేలంను నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థకు చెందిన 14 ప్రాంతాల్లోని మరుగుదొడ్లు, సైకిల్ స్టాండ్ లు, మార్కెట్లకు సీల్డ్ టెండర్ బహిరంగ వేలం చేపట్టగా 13 ప్రాంతాల్లో టెండర్ దార్లు పాల్గొని టెండర్ దాఖలు చేశారని, పాల ఆసుపత్రి వద్ద మరుగుదొడ్లకు ఎవరూ పాల్గొనలేదన్నారు. టెండర్ లో పాల్గొని, అధిక బిడ్ దాఖలు చేసిన వాటిని ఆమోదం కోసం కమిషనర్ కి,



స్టాండింగ్ కమిటి కి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, రెవెన్యూ అధికారులు రెహ్మాన్, రవి కిరణ్ రెడ్డి, సాదిక్ బాష, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం డేస్ విత్తనాలపై అవగాహన



**మాచవరం మేజర్ న్యూస్**

పీఎం డేస్ విత్తనాలపై కొత్త గణేష్ పాడు గ్రామంలో అవగాహన కార్యక్రమం జరిగింది. గురువారం రోజు కొత్త గణేష్ పాడు గ్రామం నందున గ్రామసభ మీటింగ్ నిర్వహించడం జరిగింది. గ్రామ సభలో ఖరీఫ్ యాక్షన్ భాగంగా గ్రామంలో ప్రతి ఒక్క రైతు పీఎం డేస్ విత్తనాలను ఉపయోగించుకోవాలని, 365 లో భూమిని పంటతో కప్పి ఉంచాలని, నవధాన్యాలు సాగు నేలతల్లికి ఎంతో బాగు చేస్తుందని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పేర్కొన్నారు. యూనిట్ ఇంచార్జి సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు యాక్షన్ ప్లాన్ లో పాల్గొనే విధంగా రైతులను కలిసి అందరు భాగస్వాములు అయ్యి ప్రతి ఒక్కరు పకృతి వ్యవసాయం చేయాలని చెప్పడం జరిగింది. విషపూరితమైన రసాయనాలు ఎక్కువ వాడడం వల్ల మీ నేలతో పాటు మీ ఆరోగ్యం కూడా కలుషితం అవుతుందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలో గ్రామ సర్పంచులు పళ్ళ నరేంద్రబాబు భీష్మయ నరసింహారావు నాయకులు గ్రామంలోని రైతులు మహిళా సంఘాలు వివోఏగ్రామ యొక్క పిహెచ్ఏ సతీష్ ఎస్పీఎంయు ఎన్ ఎఫ్ ఏ ఉషారాణి పిడుగురాళ్ల డివిజన్ ఏమిటి బాజీ బాబు కొత్త గణేష్ పాడు గ్రామ వైఎస్ఆర్పి ఉషారాణి శ్రీను నాయక్ పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామితిరునాల ఏర్పాట్లు పరిశీలించిన : ఎమ్మెల్యే



**మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్:** పలనాటి ఇలవేల్పు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ ఏర్పాట్లను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం పరిశీలించారు. ఆలయ లోపల నూతనంగా నిర్మిస్తున్న యాగశాలను, వాహనశాలన పరిశీలించారు. అలానే కల్యాణ మండపం, వీరభద్రుడి స్వామి ఆలయం,స్వామి వారి రథాన్ని పరిశీలిస్తూ కలయతిరిగారు.

అనంతరం స్వామి వారి రథోత్సవానికి సంబందించిన మాడ వీధుల్లో నెలకొన్న అడ్డంకులను పరిశీలించి, అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు అక్కిరెడ్డి, ఆలయ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాక్ష ఎన్నికకు వైసీపీ బాయ్ కాట్

**నరసరావుపేట, మేజర్ న్యూస్:**




నరసరావుపేట మండల ఉపాధ్య క్షుడి ఎన్నికలను బహిష్కరిస్తు న్నట్లు మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రెడ్ బుక్ రాజ్యాంగా నికి, పోలీసుల బెదిరింపులు, అరాచకా లకు వ్యతిరేకంగా ఎన్నికల నామినేష న్లకు వెళ్లటం లేదన్నారు. కనీసం జిల్లా కలెక్టర్, ఎస్పీ సైతం స్పందించడం లేదన్నారు. తమ ఎంపీపీ భర్తను అరెస్టు చేశారని, ఎంపీటీసీని కిడ్నాప్ చేశారన్నారని ఆరోపించారు.

## జీఎంసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం

**- అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**

నగర పాలక సంస్థలో పని చేసే కార్మికులు , ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి నెల ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని, కార్మికులు, ఉద్యోగులు తమ సమస్యలపై నేరుగా తమకు అర్జీలు, ఫిర్యా దులు అందించవచ్చని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. గురువారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ కార్మికులు, ఉద్యోగులు సమస్యల పరిష్కారంకు వర్కర్స్ గ్రీవెన్స్ని కమిషనర్ ఛాంబర్లో అదనపు కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ విభాగాల వారీగా కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంకు ప్రతి నెల వర్కర్స్ గ్రీవెన్స్ నిర్వహిస్తామని, గ్రీవెన్స్ లో అందే ఆర్జీలను, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని విభాగాదిపతులకు స్పష్టం చేశారు. కార్మికులు కూడా తమకు అందే జీతాలు, ఇతర అలవెన్స్ ల సమస్యలపై గ్రీవెన్స్ లో నేరుగా తమ దృష్టికి తేవాలన్నారు. అలాగే ప్రతి కార్మికుడు ఉద్యోగి పరిపాలన సౌలభ్యం దృష్ట్యా కేటాయించిన విధులకు తప్పనిఅరిగా హాజరు కావాలని కానివారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణకై వార్డుల వారీగా ఈ ఆటోలను డ్రైవ్ చేయడానికి కేటాయించ బడిన ఇంజనీరింగ్ విభాగ కార్మికులు వెంటనే విధుల్లో చేరాలన్నారు. కార్యక్రమంలో సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, యం.హే.ఓ డాక్టర్ రవి బాబు, మేనేజర్ బాలాజీ బాషా, విభాగ సూపరిండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు

## ఎంపీడివో కార్యాలయంలో రుణమేళా

నూజెండ్ల మేజర్ న్యూస్:-మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి ఆధ్వర్యంలో గురువారం బీసి, ఈబిసి, కమ్మ,రెడ్డి, వైశ్య కార్పొరేషన్ల రుణమేళ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ 57 యూనిట్లకు 398 అప్లికేషన్స్ అంతర్జాలంలో నమోదు చేసుకున్న లబ్ధిదారులు అప్లికేషన్లు అన్నీ పరిశీలించి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకర్స్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ పగడాల కేసులో దోషులను కఠినంగా శిక్షించాలి

పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : గత రెండు రోజుల క్రితం క్రైస్తవ సువార్తికుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల రాజమండ్రి సమీపంలో ఆక్సిడెంట్ కు గురై చనిపోవడం జరిగిందని పోలీసులు చెబుతుండగా క్రైస్తవులు క్రైస్తవ సంఘాలు ప్రవీణ్ కుమార్ ని హత్య చేసి యాక్సిడెంట్ గా చిత్రీకరించారని ఆరోపిస్తు ఈరోజు పిడుగురాళ్ల బీడీ చెన్నయ్య కాంప్లెక్స్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి ప్రవీణ్ కి నివాళు లర్పిస్తూ పిడుగురాళ్ల మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ బాసిపోగుసాగర్ బాబు మాట్లాడుతూ.. భారతదేశంలో క్రైస్తవులకు రక్షణ లేకుండా పోయిందని అమెరికాలో ప్రపంచ దేశాల్లో మత స్వేచ్ఛ ఉందని అక్కడ ఇండియా వాళ్ళు అమెరికాలో ప్రెసిడెంట్ పదవులకి పోటీ చేస్తున్నారని, ఇక్కడ మాత్రం కొంతకాలం క్రిత్రం ఒరిస్సాలో ఆస్ట్రేలియా మిషనరీ గ్రహంస్టేయిన్ ని ఆయన ఇద్దరు కుమారులను మతోన్మాదులు కారులోనే సజీవ దహనం చేశారని, అలాగే తెలంగాణ, ఆంధ్రాలో సువార్తికులపై కుడితి నీళ్లు పోయడం పర్మిషన్ ఉన్నా సువార్త సభలను దౌర్జన్యంగా అడ్డుకోవడం, చర్చీలపై దాడులు చేయడం చేస్తున్నారని కొన్ని టీవీ ఛానల్లో ప్రవీణ్ పగడాల పాల్గొని వేదాల గురించి మాట్లాడటం వాళ్ళ కంటగింపుగా మారి ప్రవీణ్ ని అంత మొంది చాలనే ఉద్దేశంతోనే ఇంతటి ఘాతాకానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల్లో అద్దంకి రంజిత్ ఓఫిర్ పిడి సుందర్ రావు, అజయ్ బాబు, సిహెచ్ సాంబశివరావు, హనీ జాన్సన్, జాషువా, డానియల్, చేగుడీ సత్యప్రకాష్ సువార్త నిమిత్తం ఆంధ్ర తెలంగాణకు ప్రయాణాలు చేస్తుంటారని



'వారికి శివశక్తి అధినాయకులు కరుణాకర్, సుగుణ లలిత్ కుమార్, హేమరా ప్రసాద్, రాధా మనోహర్ దాస్ లాంటి వారి నుండి ప్రాణహాని ఉందని వారి నుండిరక్షణ కల్పించాలని పిడుగురాళ్ల ఏ ఎస్ ఐ శ్రీనివాసరావు కి పై వారిపై కంప్లైంట్ ఇచ్చి అక్కడ నుండి తాహసిల్దార్ వారి కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి మండల తాహసిల్దారు కి క్రైస్తవులు, క్రైస్తవ సంఘాలకు రక్షణ కల్పించాలని విన్నతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు మారాసు డేవిడ్ రాజు, కొలు కులపల్లి ఆనంద్, వాసా నవయ్య, కొమ్ము విజయ్ కుమార్, బి రాజు, టి పాల్ రాజు, అంబేద్కర్ ప్రచార సేవా సమితి అధ్యక్షులు దేగల అబ్రహం, యస్ ఆనంద్, వి అజయ్ కుమార్, జయరాజు, అంబేద్కర్, నాగేశ్వరరావు, ప్రసంగి, మోషే, సుబ్బారావు ప్రసాద్, సాగర్, నాగూర్, బాజీ, కొమ్ము మరియదాస్, పాస్టర్ బంక సురేష్, పత్రా సుధాకర్, ఇశ్రాయేలు, డేవిడ్, కోటేశ్వరావు, ఇమ్రామ్ కోట స్వామి, లెక్కల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మీ విశ్వాసానికికట్టుబడి అత్యుత్తమ ఆభరణాల తయారీలో రారాజు కళ్యాణి జ్యువెలర్స్



**గుంటూరుసిటీ, మేజర్ న్యూస్ :**

కళ్యాణి జ్యువెలర్స్ మీ విశ్వాసానికి కట్టుబడి, నూతన తరం ఆభరణాలను సరసమైన ధరలకే అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం గల్లా మాధవి పేర్కొన్నారు. గుంటూరు నగరంలో రెండవ అతిపెద్ద జ్యువెలరీ షాపును కళ్యాణి జ్యువెలర్స్ ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు.గుంటూరు నగరంలో ఖ్యాతి గాంచిన కళ్యాణి జ్యువెలర్స్ మరో అద్భుతమైనలగ్జరీ ఆభరణాల కొత్త విభాగాన్ని ప్రారంభించింది. గురువారం ఉదయం 10:00 గంటలకు, ఈ వైభవోత్సవాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం గల్లా మాధవి ఘనంగా ప్రారంభించారు.ఈ సంస్థను జితేంద్ర కుమార్ తన తండ్రి, లేట్ బాబులాల్ కు అంకితం చేస్తూ ప్రారంభించడం అంటే కుటుంబం పట్ల పెద్దలపట్ల వారికున్న బాధ్యతను తెలియజేస్తుందని ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకుని నగర పౌరులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కళ్యాణి జ్యువెలర్స్ 36 సంవత్సరాలుగా నాణ్యత, విశ్వాసం, శ్రద్ధతో వినియోగదారులకు అత్యుత్తమ ఆభరణాలను అందిస్తున్నదన్నారు. లగ్జరీ ఆభరణాల ఈ కొత్త విభాగంలో ఆధునిక డిజైన్లు, విభిన్న శైలి, అత్యున్నత నాణ్యతతో కూడిన రత్నాల సమాహారం అందుబాటులోకి వచ్చింది. వినియోగదారులు మరింత వైభవంగా మెరిసే అత్యుత్తమ ఆభరణాలను ఇక్కడ నుంచి ఎంపిక చేసుకోవచ్చని పేర్కొన్నారు.



# ఉప సర్పంచ్ గా "అనంతలక్ష్మి"

**వినుకొండ మేజర్ న్యూస్:**

మండలంలోని చీకటిగలపాలెం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా టీడీపీకి చెందిన ములక అనంతలక్ష్మి ని ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ వార్డు మెంబర్లు, గ్రామంలోని టిడిపి నాయకులు పెద్దలు నూతన ఉప సర్పంచ్ ని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## ఉప్పలపాడు ఎన్టీఆర్ కాలనీ మెయిన్ బజార్ స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయించిన గౌరవ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్:**



సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ ఆఫ్ ఏపీ లిమిటెడ్ ఆపరేషన్ సబ్ డివిజన్ . ఈరోజు ఉప్పలపాడు ఎన్టీఆర్ కాలనీ వాసులు మెయిన్ బజార్ స్ట్రీట్ లైటిల్ లేక ఇబ్బంది పడుతున్నారు దానిని గుర్తించిన గౌరవ శాసనసభ్యులు గౌరవ ఇన్చార్జి మినిస్టర్ గొట్టిపాటి రవికుమార్ కి తెలియజేసి సిలిండర్ ఫీచర్స్ దాదాపు 14 లక్షల వ్యయంతో 2ఐ8%వీవాా% ఉప్పలపాడు ఎన్టీఆర్ కాలనీ నందు నూతనంగా 14.8 లక్షలు వ్యయంతో బజార్ లైట్లు కొరకు సుమారు 1900 మీటర్ లైన్లు నిర్మించడం జరిగింది. కొత్తగా నిర్మించిన లైన్ వలన ఉప్పలపాడు మెయిన్ రోడ్డు నుండి డియర్ కాలనీ వరకు సుమారు 60 వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి నర్సారావుపేట శాసనసభ్యులు మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీవాసులు కష్టాలు ఒక్కోటిగా తీరుస్తున్నామని రోజు ఈ రోడ్ను వెళ్లాలంటే భయ భ్రాంతులకు గురవుతున్నటువంటి కాలని వాసులకి శాశ్వత పరిష్కారం చూపించిన గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ శాఖ మినిస్టర్ కి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ డిఇ కి ఎస్సీ కి ఏఈ గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు రాబోయే రోజుల్లో ఎన్టీఆర్ కాలనీకి రోడ్లు మరియు స్కూలు మరియు బస్సు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు కడియాల రమేష్ ఉప్పలపాడు నాయకులు శివారెడ్డి కాసా లక్ష్మీనారాయణ లక్ష్మణ్ కాలనీవాసులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## కొత్తపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా పి సుబ్బారావు



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :**

కొత్తపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పి.సుబ్బారావు బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన గుంటూరు, తెనాలి, చీరాల బాపట్లలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించారు. పని చేసిన ప్రతి చోట ప్రజల మన్ననలను పొందారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి సుబ్బారావు మాట్లాడుతూ తాను 2025 లో ఎస్ఐగా ప్రమోషన్ పొంది విధులలో చేరానని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మెరుగైన పని తీరుతో ముందుకు వెళ్తానని తెలిపారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## శివాజీకి మాతృవియోగం

**పెదకాకాని మేజర్ న్యూస్**



పెదకాకానికి చెందిన టిడిపి సీనియర్ నాయ కుడు ఆర్ఎంపి వుప్పాల శివాజీ తల్లి వీరమ్మ (81) గురువారం మృతి చెందారు. మృతికి పలు వురు టిడిపి నాయ కులు సంతాపం తెలిపారు.

## సీఎం సహాయ నిధి పేదల పాలిట సంజీవిని - ఎమ్మెల్యే జూలకంటి



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: సీఎం సహాయ నిధిని పేదల పాలిట సంజీవని అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. గురువారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 49 మంది లబ్దిదారు లకు సీఎం రిలీఫ్ ఫండ్కు సంబందించిన రూ. 48 లక్షల 80 వేల నగదు చెక్కులను ఆయన అందజేశారు. నిరుపేదల వైద్య ఖర్చుల నిమిత్తం ఆపన్న అస్తంలా ఉన్న సీఎం సహాయ నిధిని ఆపదలో ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

## ఇండియన్ హెల్త్ కేర్ బీపీవో క్యాంపస్ ఇంటర్వ్యూలకు విశేష స్పందన

**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :**



స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో గురువారం ఇండియన్ హెల్త్ కేర్ బిపిఓ చెన్నై వారు నిర్వహించిన పూల్ క్యాంపస్ ప్లేస్ మెంట్ డ్రైవ్-2కే25 ఇంటర్వ్యూలకు వివిధ కళాశాలల నుంచి 77 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగ భూషణం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ హెల్త్ కేర్ బిపిఓ,సీఈవో, జె. శ్రీధర్ విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూ లో 66 మంది ని మెడికల్ కోడింగ్ ఎక్జిక్యూటివ్, మెడికల్ బిల్లింగ్ ఎక్జిక్యూటివ్ పోస్ట్ లకు ఎంపిక చేసినట్లు, వారందరికీ ఇండియన్ హెల్త్ కేర్ వారు వారం రోజులలో జాబ్ ఆఫర్ పంపనున్నట్లు సీఈఓ జె. శ్రీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదన రావు, పాల్గొని ఇండియన్ హెల్త్ కేర్ బీపీవో , సీఈఓ జె. శ్రీధర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి. సీతారామయ్య, డాక్టర్ ఎ. ప్రత్యూష, ప్లేస్ మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మ శ్రీనివాస రావు, సభ్యులు పాల్గొన్నారు.

## వినుకొండలో ముగిసిన బార్ కౌన్సిల్ ఎన్నికలు



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ బార్ అసోసియేషన్ ఎన్నికల లో 103 ఓట్లకు గాను పోలైన ఓట్లు 93. ప్రెసిడెంట్ అభ్యర్థిగా మీసాల శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్ పి వి రమణ రెడ్డి, సెక్రెటరీ పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్ జాయింట్ సెక్రటరీ గా నీలం శేఖర్ బబాబు ట్రెజరర్ గా వరాగని శివ శంకర్ బాబు ఎన్నికయ్యారు. గెలుపొందిన వారు బార్ అసోసియేషన్ ఐక్యతగా ఉండటానికి మరియు నూతన కోర్టు తీసుకురావడానికి కృషి చేస్తామని తెలియజేశారు గెలుపొందిన వారికి సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## చీకటిగలపాలెం ఉపసర్పంచ్‌గా ములక అనంతలక్ష్మి



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ మండలం చీకటిగల పాలెం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌గా (టిడిపి) ములక అనంతలక్ష్మి గురువారం ఎన్నుకోబడిన. సందర్భంగా పంచాయతీ వార్డు మెంబర్లు, గ్రామంలోని టిడిపి నాయకులు పెద్దలు నూతన ఉప సర్పంచ్ గా ఎన్నికైన అనంత లక్ష్మి ఘనంగా సత్కరించి అభినందించారు.

# రంజాన్ తోఫా పంపిణీ పాల్గొన్న కన్నా







**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలో రంజాన్ మాసం పురస్కరించుకుని పేద ముస్లింలకు తోఫా మాజీ మంత్రి, శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కఠినమైన ఉపవాస దీక్షలు పాటించడం గొప్ప విషయం అన్నారు.ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు మత పెద్దలు పాల్గొన్నారు.

## రద్దీ ప్రదేశాలలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు : ట్రాఫిక్ డిఎస్పి రమేష్





**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** ట్రాఫిక్ రద్దీ ప్రదేశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆయా ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈస్ట్ ట్రాఫిక్ సిఐ, ఇతర పోలీసు అధికారులను ట్రాఫిక్ డిఎస్పి రమేష్ ఆదేశాలు జారీ చేశారు. గురువారం జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, మణిపురం ఫ్లై ఓవర్, వాసవి కాంప్లెక్స్, పొన్నూరు రోడ్డు, ఆర్ కె టి సెంటర్, హేమని సెంటర్, మున్సిపల్ ఆఫీసు ఏరియా, పేరేచర్ల బస్టాండ్ ఏరియా, ఎత్తు రోడ్డు, రామనామ క్షేత్ర రోడ్డు, నల్లచెరువు రోడ్డు, ఏటుకూరు రోడ్డు ప్రాంతాలలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలను పరిశీలించారు. స్పీడ్ బ్రేకర్లను, డివైడర్లు ఏర్పాటు, సీసీ కెమెరాలు, స్టాప్ బోర్డులు, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ గారితో పాటు ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్, ఎస్సై రవీంద్ర బాబు, ఉన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
జి.హిరన్మాయి (కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.